క్లుప్తంగా

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన నర్సింహమూర్తి



సబ్బితి నర్సింహమూర్తిని అభినందిస్తున్న ఎంపీపీ బత్తుల రత్నకుమారి, అప్పన ప్రసాద్

పెదపాడు: జిల్లా కలెక్టరు ఉత్తర్వులు మేరకు స్థానిక మండల అభివృద్ధి అధికారిగా నియమితులైన పెదపాడు ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి మంగళవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నర్సింహమూర్తిని ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనకదుర్గా ప్రసాద్, పెదపాడు మండల పరిషత్ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అలుగులగూడెంలో డ్రెయినేజీ నిర్మాణం



డ్రెయినేజీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నేతలు

దెందులూరు: దెందులూరు పంచాయతీ శివారు అలుగులగూడెంలో అన్ని వీధుల్లో డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. అలుగులగూడెంలో దశాబ్దాలుగా డ్రెయిన్ల సౌకర్యం లేకపోవడంతో వందలాది మంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి స్పందించి నిధులు విడుదల చేయడంతో అన్ని వీధుల్లో నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.మంగళవారం స్థానిక వార్డు మెంబరు, వైఎస్సార్ సీపీ నేత రవిప్రసన్న రాణి, నాయకులు కమ్ముల రవి, ఆనంద్, అంబేడ్కర్ నిర్మాణ పనులను పరిశీలించారు.

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి



భీమడోలులో రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

భీమడోలు: బడుగు, బలహీన వర్గాల, పేదల సమస్యల పరిష్కారానికి వంగవీటి మోహన రంగా కృషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత వంగవీటి మోహనరంగ 35వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన విగ్రహానికి రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు మద్దాల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నాయకులు వర్దినీడి సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు భీమడోలులో 'గడపగడపకు'

భీమడోలు: భీమడోలు సచివాలయం 2 పరిధిలోని బీసీ కాలనీలో ఈనెల 27వ తేదీ బుధవారం సాయంత్రం 4గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు భీమడోలు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సూర్యప్రకాష్

ఏలూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వైఎస్సార్ సీపీ పోణంగి గ్రామ నాయకుడు గేదెల సూర్యప్రకాష్ నియామకమయ్యారు. మంగళవారం తాడేపల్లిగూడెంలో డీఎల్‌డీఏ చైర్మన్ పసల కనకసుందరరావుతో కలిసి ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని పోణంగిలో ఆయన వివరించారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆశీస్సులతో డీఎల్‌డీఏ సభ్యుడుగా ఎన్నికయ్యానంటూ కృతజ్ఞతలు తెలిపారు. డీఎల్‌డీఏ మరింత అభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

ఐఆర్ ప్రకటించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): గత జూలై నెల నుంచి నూతన పీఆర్సీ అమలుకు వెంటనే ఐఆర్‌ను ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి.రామారావు కోరారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం స్థానిక ఇష్టా కార్యాలయంలో రామారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, పురేటి వెంకటరత్నంకు సంతాపం తెలిపారు. రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రెడ్డిదొర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే రంగావలి, జిల్లా శాఖ సబ్ కమిటీ సభ్యులు జీఎస్ శాస్త్రి, ఎస్ దొరబాబు, కేఎన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- ఘనంగా క్రీడాపోటీలు ప్రారంభం



దెందులూరు: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం

దెందులూరు: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం దెందులూరు గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్, షటిల్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దెందులూరు మండలంలో 5,034 మంది క్రీడాకారులు నమోదు చేసుకోవడం శుభపరిణామమన్నారు. పురుషులతో పాటు మహిళలు సైతం క్రీడలు ఆడేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా క్రీడా సామగ్రి అందిస్తోందన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆడుదాం ఆంధ్ర పోటీల్లో జిల్లాలో దెందులూరు జట్లు ప్రథమ స్థానంలో నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. అనంతరం అన్ని విభాగాల క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. క్రీడాకారులచేత ప్రతిజ్ఞ చేయించారు. కొద్దిసేపు అన్ని క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీలు తోట విజయకుమారి, తాళ్ళూరి నాగరాజు, పులిపాటి ఆనంద్, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, యువజన విభాగ మండల అధ్యక్షుడు గోరిపర్తి శ్రీనివాస్, సర్పంచ్ తోట ఏసమ్మ, అధికారులు తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీఓ భీమరాజు, ఎంఈఓలు ఏవీఎస్‌వీ ప్రసాద్, అన్నమ్మ, ఏపీఎం వేణుగోపాల్, ఉపాధి ఏపీఓ దశరధరామ్‌జీ, సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి, కార్యదర్శులు, వీఆర్వోలు అన్ని వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ప్రజలు పాల్గొన్నారు. పోతునూరు ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్ రమాదేవి డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జీ), ఎంపీటీసీ సున్నా నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సున్నా ఫణీంద్ర, డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, పార్టీ కార్యదర్శులు రమేష్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు ప్రారంభం

పెదపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని పెదపాడు మండల ప్రత్యేక అధికారి డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీపీ బత్తుల రత్నకుమారి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా డీపీఓ పాల్గొన్నారు.మంగళవారం పెదపాడు పాఠశాల మైదానంలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన విజేతలను మండల స్థాయికి పంపించనున్నారు. పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి, తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, ఎంపీటీసీ అక్కినేని గోపిచంద్ర దుర్గాప్రసాద్, హెచ్‌ఎం పీ వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, నాయుడుగూడెం సర్పంచ్ సిద్ధాబత్తిన జోజమ్మ, ఎంపీటీసీ మారుమూడి కృపామణి, కొత్తూరు విమలారావు పాల్గొన్నారు.



పెదపాడు: జెడ్పీ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రను ప్రారంభిస్తున్న ఎంపీపీ బత్తుల రత్నకుమారి, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్

5,691 మంది నమోదు

పెదవేగి : పెదవేగి మండల పరిషత్ కార్యాలయములో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జీవీవీ సత్యనారాయణ, ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్, తహసీల్దార్ ఎస్. నాగరాజు గ్రామ పెద్దలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ముందుగా రిబ్బన్‌ను కట్ చేసి, బలూన్లు వదిలి పోటీలను ప్రారంభించిన ఎంపీపీ, క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రత్యేకాధికారి జీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆడదాం ఆంధ్రకు సంబంధించి పెదవేగి మండల వ్యాప్తంగా 5,691 మంది క్రీడాకారులు నమోదు చేసుకున్నారని చెప్పారు. 661 టీంలుగా నమోదు చేసుకొని, వీరందరికీ డిసెంబర్ 26 నుంచి సుమారు 332 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సుమారు 11మంది డ్రిల్ మాస్టర్లు, 280 మంది వలంటీర్లు రిఫరీలుగా పని చేస్తామని ఆయన అన్నారు. వీటికి సంబంధించి పెదవేగి మండలంలో 30 పంచాయతీల పరిధిలో సుమారు 20 గ్రౌండ్‌లను ఇప్పటికే సిద్ధం చేశామని, ఐదు రకాల ఆటలు (క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్) ఆడే విధంగా ఈ గ్రౌండ్‌ను తయారు చేశామని చెప్పారు. గ్రామ స్థాయిలో ఈనెల 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు, మండల స్థాయిలో జనవరి 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తామని ప్రత్యేకాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్ మనోజ్, గ్రామ పెద్దలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



పెదవేగి: ఆడుదాం ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ తాతా రమ్య, అధికారులు

క్రీడలతో శారీరక, మానసిక వికాసం

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం



గణపవరం: డిగ్రీ కాలేజీలో షటిల్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని, యువత ప్రతి రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయవచ్చునని అన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వార్డు సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రకు యువత నుంచి మంచి స్పందన వస్తోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మండల కేంద్రాల్లో మినీ స్టేడియాలు నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు, పురుషులకు వివిధ విభాగాల్లో నిర్వహించే ఆటల పోటీలు ప్రారంభించారు. తొలుత గణపవరం సెంటర్‌లో బాలికోన్నత పాఠశాల వద్ద నుంచి క్రీడాకారులు, యువకులతో నిర్వహించిన 2కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, మండల అధ్యక్షుడు అర్ధవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి, డిగ్రీ కాలేజి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కాకర్ల శ్రీను, వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి దుర్గాభవాని, సర్పంచ్ మూర అలంకారం, వైఎస్సార్ సీపీ నాయకులు దండు రాము, నడింపల్లి సోమరాజు, రొంగల శ్రీను, మహ్మద్‌జానీ, అల్లాడి రఘు, తెనాలి సునీల్, చనుమూరి శివ, దగ్గునాగేంద్ర, ఎంపీటీసీ సభ్యులు దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంఈవో పుచ్చల శేషు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

యువత ప్రతిభను గుర్తించేందుకే క్రీడాపోటీలు

ఉంగుటూరు: యువత ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. నారాయణపురం బాపిరాజు స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ఎమ్మెల్యే వాసుబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తిలో ఆటలు ఆడాలని పిలుపుఇచ్చారు. ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని, విజేతలకు నగుదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. అథ్లెటిక్‌లో భారత్ తరపున పలుమార్లు సారథ్యం వహించిన క్రీడాకారుడు విజయరామరాజు మాట్లాడుతూ ఆరోగ్యం కోసం అందరూ నిత్యం వ్యాయామం చేయాలన్నారు. జ్యోతిని వెలిగించి క్రీడలను వాసుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఎంఈవో శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రేమాన్విత, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు పుత్సకాయల విష్ణుమూర్తి, తహసీల్దారు వెంకటరమణ, పాల్గొన్నారు.

క్రీడాకారుల ఉజ్వల భవిత కోసమే 'ఆడుదాం ఆంధ్ర'

భీమడోలు: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ఉజ్వల భవిత కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా అనే మహాయజ్ఞాన్ని తలపెట్టారని, క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్ అన్నారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఆగడాలలంక గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉల్లాసభరిత వాతావరణంలో క్రీడా సంబరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భీమడోలు ఉన్నత పాఠశాలలో క్రీడా జెండాను జెడ్పీటీసీ, సర్పంచ్‌లు ఎగుర వేసారు. అనంతరం తొలి రోజు నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఫిబ్రవరి 10వతేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి మాట్లాడుతూ మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్‌లో 200 టీములు పాల్గొంటున్నారని, సుమారు 1,654 మంది క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. భీమడోలులో ఆర్జావారిగూడెం, లింగంపాడు టీములు పోటీల పడ్డాయి. మండల స్థాయి పోటీలకు 12 టీములను ఎంపిక చేసారు. తొలుత అన్నేవారిగూడెం యూపీ పాఠశాల చిన్నారుల కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, ఎంఈవో ఈదుపల్లి శ్రీనివాసరావు, ఎస్సై చావా సురేష్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, హెచ్‌ఎంలు బి.శ్రీనివాసరావు, ఎస్‌కే మస్తాన్, బాలిన సత్యనారాయణ, నాయకులు అంబటి నాగేంద్రప్రసాద్, ఆళ్తి సురేష్ కుమార్, కార్యనిర్వాహక అధికారులు, ఎన్. ఠాగూర్, ముత్తయ్య, మురళీ, సూర్యకుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గుండుగొలను, పూళ్లల్లో

గుండుగొలనులో క్రీడా సంబరాలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ప్రారంభించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు వాలీబాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎంఈవో-2 అయినపర్తి భాస్కర్, పీటీఏ అధ్యక్షుడు ఎస్.మాధవ, వార్డు సభ్యులు గొటికల మురళీ, నల్ల శంకర్, నాయకులు నల్ల శ్రీనివాసరావు, హెచ్‌ఎం సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పూళ్లలో ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పూళ్ల, కురెళ్లగూడెం, కోడూరుపాడు సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, మానుకొండ నాగేశ్వరరావు పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఎంపీటీసీ గంటా శ్రీనివాసరావు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

భీమడోలు: క్రీడాకారుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి అన్నారు. భీమడోలు ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, ఆర్డీవో మండల టీమును అభినందించారు. మండలంలో 200 టీములు పాల్గొంటున్నాయని, 1,654 మంది నమోదు చేసుకున్నారన్నారని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: నారాయణపురంలో క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు: ఆడుదాం ఆంధ్ర పోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



భీమడోలు: పూళ్లలో పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ తదితరులు



భీమడోలు: గుండుగొలనులో క్రీడాకారులకు క్రీడాసామగ్రి అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

దెందులూరు: పోతునూరులో ఇటీవల మృతి చెందిన మద్దా భుజంగరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్ రమాదేవి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసే డొమినిక్, డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, బుద్దా అర్జున, రమేష్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శ


దెందులూరు: పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పోతునూరులో కాలి ప్రసాద్, లింగాల ధర్మారావు కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. కొవ్వలిలో వెలమాటి మోహనకృష్ణ భార్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సర్పంచ్ ఇంటేటి మధులత, కొమ్మిన రాము, రంగారావు, వాసే డొమినిక్ పాల్గొన్నారు.



పోతునూరులో మద్దా భుజంగరావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

సంస్కృతీ సంప్రదాయాలతోనే సమాజ మనుగడ

గణపవరం: సంస్కృతీ సంప్రదాయాలు, సనాతన ధర్మాలు సమాజ మనుగడకు దోహదపడతాయని పలువురు అన్నారు. గణపవరానికి చెందిన రుద్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరి మాత అవార్డుల ప్రధానోత్సవం మంగళవారం గణపవరం కన్యకాపరమేశ్వరి వర్తకసంఘ భవనంలో నిర్వహించారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ సాహిత్యం, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికి కృషి చేస్తున్న రుద్రరాజు ఫౌండేషన్‌ను అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆర్‌వీఎస్ రాజు దంపతులు ఏటా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి ఏటా అవార్డులతో సత్కరించడం మంచి సంప్రదాయమని, మూడు దశాబ్దాలుగా ఫౌండేషన్ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమన్నారు. ఈ సందర్భంగా రుద్రరాజు ఫౌండేషన్ తరపున గోదావరి మాత అవార్డులను డా.సాగిరాజు సత్యనారాయణరాజు, కాశీపట్నం ఉమ, యండవల్లి పాండు రంగ, టీఎస్‌వీ రంగనాయకులు, ఈవీ సత్యనారాయణ, వంగర చంద్రశేఖరాచార్యులకు అందజేసి, ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఆర్‌వీఎస్ రాజు అమృతోత్సవ జీవన సాఫల్య పురస్కారాలను సాహిత్య రంగంలో తెన్నేటి లక్ష్మీనర్సింహమూర్తి, సామాజిక రంగంలో రచయిత భవిష్య, చారిత్రక పరిశోధన రంగంలో గాదం గోపాలస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌వీఎస్ రాజు,అన్నపూర్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు పాల్గొన్నారు.



సాహితీవేత్తలకు అవార్డులు అందజేస్తున్న ఆర్‌వీఎస్ రాజు దంపతులు


వృద్ధులకు దుస్తుల పంపిణీ

పెదపాడు: కుటుంబం అభివృద్ధి చెందాలంటే ఉన్నత విద్య అభ్యసించడమే మార్గమని ప్రముఖ న్యాయవాది రామాల జాన్‌రాజు తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పెదపాడు సాల్వేషన్ ఆర్మీ చర్చి ఆవరణలో వృద్ధులకు వితంతువులకు మంగళవారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేసారు. పెదపాడుకి చెందిన న్యాయవాది రామాల జాన్‌రాజు 30 మందికి చీరలు అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వృద్ధులు, వితంతువులకు మానవత తరపున 30 మందికి దుప్పట్లు అందించారు. ఉపాధ్యాయుడు వేల్పుల ప్రభాకరరావు, సంఘ కాపరి బోడ ఏసు దాసు, మెర్సీ మార్గరేట్ దంతమళ్ల వర్రప్రసాద్ పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి ఘటనలో ఇద్దరికి రిమాండ్

భీమడోలు: పాత గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపర్చిన ఇద్దరిని మంగళవారం అరెస్ట్ చేసి భీమడోలు కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు. పూళ్లలోని పాతల నాగరాజుపై అదే గ్రామానికి చెందిన కాండ్రు ఇస్సాక్, ఇంజేటి కృపమ్మ దాడి చేశారు. ఈ ఘటనలో నిందితులిద్దరిని పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితులిద్దరూ గతంలో నాగరాజుతో ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవ పడి కొట్టడంతో వారిపై కేసు నమోదైంది. ఈ కేసులో రాజీపడమని వారిద్దరూ నాగరాజుపై ఒత్తిడి పెంచి బెదిరింపులకు దిగారు. దీనికి అంగీకరించని కారణంగా నాగరాజును అడ్డగించి కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో ఆసుపత్రి పాలయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమడోలు పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా భీమడోలు మేజిస్ట్రేట్ టీఏఎస్ఎస్ఆర్‌కే ఆదిత్య రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా నాగమ్మతల్లికి తెప్పోత్సవం



కైకరం చెరువులో నాగమ్మతల్లికి తెప్పోత్సవం

ఉంగుటూరు: కైకరం సుబ్రహ్మమణ్య షష్టి ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో మంగళవారం రాత్రి భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఐదు వేల మంది భక్తులు అన్నసమారాధనలో పాల్గొన్నారు. గ్రామంలో నాగమ్మతల్లి ఊరేగింపు నిర్వహించారు.అనంతరం గ్రామం మంచినీటి చెరువులో నాగమ్మతల్లి తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తెప్పోత్సవాన్ని తిలకించారు. ఎస్సై మణికుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు శానం బాబ్జి, పుప్పాల గోపి, అద్దేపల్లి శేషయ్య, కొరిపల్లి శ్రీనువాసరావు, రవి, నాని, ఫైర్ ఆఫీసరు నాగరాజు పర్యవేక్షించారు. చేబ్రోలు -కైకరం గ్రామాల మధ్య జాతీయరహదారిని ఆనుకుని ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద, ఉంగుటూరు సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.